# Completed Workshop in Dept. of Computer Science on Problem Solving and Programming with Python

## కంప్యూటర్  సైన్స్ విభాగంలో ముగిసిన వర్క్ షాప్

Date: 01.02.2020

ద్రావిడ విశ్వవిద్యాలయంలోని కంప్యూటర్ సైన్స్ విభాగంలో "ప్రాబ్లెమ్ సొల్వింగ్ అండ్ ప్రోగ్రామింగ్ విత్ పైథాన్ "అనే కోర్సుపై వారం రోజుల పాటు జరిగిన వర్క్ షాప్ శనివారంతో ముగిసింది. ముగింపు సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో వర్సిటీ కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ వి కిరణ్ కుమార్ మాట్లాడుతూ  ఈ వర్క్ షాప్ ను ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ వారు సౌజన్యంతో నిర్వహించడం జరిగిందన్నారు. ఇలాంటి వర్క్ షాపులు నిర్వహించడం వల్ల భవిష్యత్తులో పీజీ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. వారం రోజుల పాటు జరిగిన శిక్షణలలో ఎంసీఏ, ఎమ్మెస్సీ విద్యార్థులకు ఉపయోగపడే కంప్యూటర్ కోర్సుల పై విపులంగా వివరించడం జరిగిందన్నారు. ఉద్యోగావకాశాలకు సంబంధించిన కోర్సుల పై వర్క్ షాపు నిర్వహించడం వల్ల మాకు భవిష్యత్తులో ఎంతగానో ఉపయోగపడుతుందని ఎంసీఏ, ఎమ్మెస్సీ విద్యార్థులు తెలిపారు. వర్క్ షాప్ లో పాల్గొన్న పీజీ విద్యార్థులకు వర్సిటీ ఉపకులపతి ఆచార్య జి .లోకనాథ్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య టి. అనురాధ, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ వి కిరణ్ కుమార్ లు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.



